

# క్షమాహీనుడు

కన్నడమూలం: ఎం. వ్యాస    అనువాదం: సరసా

శశీ......

వారంరోజుల క్రితం ఇన్స్పెక్టర్ నన్ను అరెస్టు చేసినపుడు నీవు అక్కడే వున్నావు "రాజేశ్వరిని హత్య చేసినందుకు నిన్ను అరెస్టుచేస్తున్నాము" అని అతను చెబుతూంటే నీకళ్ళల్లో ఒక వింతభావం కనబడింది. అటుపైన ప్రశ్నార్థకంగా నావైపుచూసి "అవునా రవీ" అన్నావు. నే నపుడు తలవొంచుకున్నాను.

నీవు పైకాలేజీ చదువుకున్నవాడివి. నీ దగ్గర నేనేమి దాచలేకపోయాను. రవీ నీమొహంచూస్తే చేయరానిదేదో చేసినట్టుందే ... ఏంచేశావు" అని అడిగావు.

అందుకు నేను జవాబుచెప్పక మునుపే ఇన్స్పెక్టరు గారొచ్చారు. వారు వచ్చేక నీ ప్రశ్నకు జవాబుదొరికింది. నీ కళ్ళల్లో బాధతాలూకు ఛాయ ఒకటి బరువుగా కదిలింది. శశీ . నామీద నీ కెంత మక్కువ...కాని, నేనీరోజు హంతకుణ్ణి!

పోలీస్ వ్యాన్ ఎక్కేటప్పుడు కడసారిగా, ఆత్మీయంగా నన్ను నీవు కౌగిలించుకొని అడిగావు "రవీ నీవు చిన్నతనం నుండీ నాకు బాగా తెలుసును. హత్య చేస్తావని మాత్రం అనుకోలేదు. ఒకరికి బాధ కలిగించడం ఎంతో పాపం అనే వాడివి కాని కాని ఇది ఎలా జరిగింది రవీ. ఎలా జరిగింది?'

కన్నీరు కార్చుతూ నిలబడిన నిన్ను చూస్తూంటే నాకు ఏడుపు ముంచుకొచ్చింది. అపరిచితులముందు ఏడ రాదని పెదవి కొరికి దుఃఖాన్ని అణచుకోగలిగాను.

శశీ . జన్మతః హంతకులుగా ఎవ్వరూ పుట్టరు. పరిస్థితులు అట్లా మార్చేశాయి నేను హంతకునిగా మారిపోయాను.

ప్రాణహత్య చేయరాదని బుద్ధుడు బోధించిన దాన్ని వెనక ఎన్నోసార్లు చెప్పాను ఇకముందూ చెబుతాను కాని ఆ క్షణంలో హత్య చేయకుండా వుండలేక పోయాను.

'ఎందుకు చేశావు?

జవాబు కావాలా శశీ?... ఆ జవాబు వింటే నీవు బాధపడ వచ్చును. కాని ఆ విషయాన్ని నీతో గాక మరెవ్వరితోనూ చెప్పుకోను నీది నాది ఒకే హృదయం ఒకే జీవం అయినందున దీనిని దాచడం సాధ్యమా?

రాజేశ్వరి పరిచయం నీకు లేదు. అలాంటి ఆడదాన్ని నీ వెప్పుడూ చూసి వుండవు స్త్రీ జాతికే తిలక ప్రాయం. కాని, అది పైన చూపుకుమాత్రమే అని ఆమె పరిచయం కలిగినప్పుడు తెలుసుకోలేక పోయాను

ఒక సుందరమయిన సంధ్యవేళ నా కామె తారసిల్లింది సముద్రపుటొడ్డులో కుంచె రంగులు, కేన్వాస్‌తో ఆమె వచ్చింది. ఒక క్షణం నేనామెను విస్తుపోయి చూశాను . సాయంకాలం నీరెండ ఆమె మోహం మీద పెదవుల ఎదురు ముంగురుల మీద పడి ఆ మోహాన్ని అపూర్వంగా మస్తాబు చేసింది... నేను కవిని కాకపోయినా నా ఎదలో ఒక కవిత సృష్టించాను . ఆ క్షణములో

ఆమె నాకు అల్లంత దూరంలో కూర్చునివుంది. అంత దూరంగా వున్నా నా హృదయానికి దగ్గరగా వున్నదనే భ్రమ కలిగింది ఆమె పెదిమల ఎర్రని బుగ్గలమీద లాస్యమాడుతున్న కురులు నా కోసమే అనుకున్నాను. నేను మానవుడనన్నది సహా మరచిపోయి ఆమెను చూస్తూ వుండిపోయాను.

ఆ చూపులో ఆకలిగొన్న భ్రమరానికి వున్న భావం పొంగి పొరలింది

ఆమె నా వైపు చూసినపుడు పెదవులు కొంచెం చలించాయి. ఆ చలింపులో గర్వం అలా అనురాగం ఆహ్వానం వుంది

శశీ ... పెదిమల చుట్టూ నల్లని ఛాయగల యువతిని నీవెప్పుడైనా చూశావా?.. అయితే నువ్వే చెప్పు అలాంటి స్త్రీని చూసిన నీవు లేక ఎవరైనా మోహానికి వశంకాక వుండగలరా

నలుపు గురించి నాకెంత మక్కువ వున్నదో నీకు తెలుసు. అంధకారంలో మౌనంగా కూర్చొని ఎన్ని సుందరమయిన ఘడియలను గడిపేవాణ్ణో ... అపుడు నీవు ఏమనే వాడివో జ్ఞాపక మున్నదా — 'దీపం వెలిగించ రాదా? ఈ చీకటి నిన్ను ఉన్మాదిని చేస్తుంది. ఈ చీకటి మోహాన్నే సైకాలజీలో మనోదౌర్బల్యం అంటారు' అనేవాడివి.

హాస్యానికలా చెబుతున్నావని అనుకునేవాడిని, అదే నిజమవుతుందని ఎరుగకపోయాను.

రాజేశ్వరి పెదవులవద్ద నల్లనిఛాయ వుండేది. ఆ నలుపు నా హృదయంలో వైరికోరికలను రేపింది, వేయి చుంబనాలు ఆ ముద్దొచ్చే పెదవుల కివ్వాలని నా మనసు తహతహలాడింది.

- ఆ నలుపు నన్ను పిలిచింది...!

ఆమె ఒకదేవతగా అగుపించి, నా హృదయము లోని ప్రేమజలాన్ని అర్పించేందుకొ భక్తుని గా కాదు కొని కూర్చొన్నాను.

కాలం గడచిపోతోంది...!

ఆ నిర్జనమయిన కడలి తీరంలో నావ్వెరి ఆలోచనలు మరీ ఎక్కువయ్యాయి ఆమెవద్దకు నడిచేను.

అవిడ కేన్‌వాస్‌లో ఒక పురుషుని ఛాయ రూపు గొనడం కనిపించింది అ రూపం ఎవరిదో పోల్చుకున్నాను అది నేను

ఆమె కేన్‌వాస్‌లో నారూపం నా హృదయంలో అమె రూపం ముద్రితమయినది. అ క్షణంలో అద్దం లేకనె నా చిత్రంలో నా అకారితమయిన కళ్ళను చూయిస్తున్నాను. నాకోరికల ప్రతిరూపం అకసులలో కనబడింది. ఆ కళ్ళు చుంబనం కోరుతున్నాయి

ఒకసారి ఆ చిత్రాన్ని చూసి మళ్ళీ ఆమె ముఖాన్ని చూసాను అమె పెదవుల వైపుకు నా దృష్టి పారించాను.

అప్పుడు నా కేమయినదో చెప్పలేను. ఆ క్షణం నాది కాదు అ నలుపుని చూడకూడదని ఎంతో ప్రయత్నించాను కాని అది వ్యర్థ ప్రయత్నమయినది ఆ నలుపు నన్ను ఆహ్వానించింది నా హృదయం వేడి పెదవుల స్పర్శ నెందుకు కోరిందో చెప్పలేను.

మళ్ళీ ఆ నలుపు రా రమ్మని పిలిచింది !

అంపరిసిన పెదవులతో దీక్షతో నన్నే చూస్తోంది. ఆ చూపులో అపూర్వమయిన సందేశమొకటి చదవ గలిగాను. 'ఒక క్షణాన్ని కూడా వృధా చెయ్యకు' అంటూంది ఆ చూపు. ఆ చూపును అర్థం చేసుకొన్నాను కాని. ఆ చూపులో యువతి మనోభావం అర్థం చేసుకోలేదు చాలా సేపు

కంపించే పెదవులు ప్రశ్నించాయి 'మీరెవరు?' చప్పున ఉత్తరం వచ్చింది - 'మీ దాన్ని.'

'అపరిచిత అంత నిర్భరంగా వుత్తర మివ్వ గలదా ” అని నన్ను నేనే ప్రశ్నించుకొన్నాను. జవాబు దొరకక మునుపే లేతవేళ్ళ చేయొకటి నన్ను పెనవేసుకొన్నది.

దుమ్మెదకు ఆహ్వానం వచ్చింది

పుష్పం స్వాగతం కోరింది

ఇంకేం కావాలి?... జరగవలసింది జరిగిపోయింది ఆ ఆకలిగొన్న పెదవుల్లో అంత దాహం వుందని నాకు తెలియదు నా పెదవులు అంత ఆకలిగొని వాయని తెలియదు.

కాని, మధు పాత్ర అక్షయంగానే వుంది!

అమెను పరిచయం చేసుకున్నాను ... అమె మంచి చిత్రకారిణి అనిపేరు తెచ్చుకొన్నట్టే అతి కామి కూడా అయినది. నీవు చెప్పినట్టు ఆ నలుపు మోహం మనో దౌర్బల్యమే ! - ఆమె మనసు అతి చంచలం!

నాకు మల్లే ఆమెకు నలుపంటే తెగ ఇష్టం. నా కళ్ళకు కాటుక పెట్టి ఆనందించేది. ఒక సారి నా మొహాన్నంతా నలుపురంగుతో నింపి ఓ! మీ రెంత బావున్నారు!' అన్నది.

చిలిపి తనమే మూర్తీభవించినట్టు, చిన్నపిల్లల వలె వర్తించేటప్పుడు చాలా ముద్దొచ్చేది. అ ముద్దే నా హృదయాన్ని గెలిచింది. రోజురోజుకీ నేను స్వార్థపరునిగా మారిపోయాను రాజీ నీవు నా దానివిగానే వుండాలి మరొవైపు చూడరాదు. నీ ఆత్మగుడిలో నేనొక భక్తుణ్ణిగా వుంటాను నీపూజారిగా వుంటాను అనేవాడిని

అప్పుడామె నవ్వేది.

స్వార్థమే ప్రేమగా మారింది!... ఇపుడని పిస్తుంది - ప్రేమయే స్వార్థమేమో!- నిజం శశీ, ప్రేమపథం - కోరిక - స్వార్థం.

ప్రేమ - అదొకటే ఉజ్వలమైన గురి ఆ గురిని చేరినవాడు తప్పకుండా లయమవుతాడు. ఆ గురి కాల్పనికంగా వుంటేనే అది స్థిరంగా వుండగలదు. 'కల్పన మాత్రమే ఎలాగుంటుంది?” అని అడుగుతావేమో!... అది నిజం శశీ. ఒక్కొక్కక్షణానికీ ప్రేమ రంగులు మారుతూంటుంది. మనం ప్రేమించినది కలకాలం మనదగ్గరే వుండాలని కోరుతాము

రాజీ ఎప్పటికీ నా దగ్గరే వుండాలని కోరాను. నా ప్రేమకి నే కోరిన వెల రాజీ దేహం! సుందరమయిన, సుకుమారమయిన రాజీ దేహం!

రాజీ దేహం ఆమె మనస్సులాగే చంచలం! ఆమె ప్రేమా అలాంటిదే. వర్షాకాలంలోని నెమలి వలె క్షణానికొక రూపం మారేది. దాన్ని నేను సహించలేదు.

ప్రేమ దేవత ప్రత్యక్షమయినది—

కాని, ఆమె దీపంలా చంచలం—

"రాజీ నీవెప్పుడూ నాదానిగానే వుండాలి' అని ఒకరోజన్నాను. దానికి జవాబు రాలేదు తిరస్కారం నవ్వొకటి పెదవుల అంచులో కనబడి మాయమయినది.

మళ్ళీ ఒక రోజామె. 'పెళ్ళి చేసుకుందామా?" అని అడిగింది.

పెళ్ళిచేసుకుని, తాళిబొట్టుతో ఆమెను బంధించాలనేదే నాఆశయం అది స్వార్థమనిపిస్తుందేమోగానీ, ఒక ఆడది ఒక మగవానికే అంకితం కావాలన్నది మన భారతీయ సంస్కృతి కదా?

నేను భారతీయుడను ఆమె భారతీయ యువతి పర రాష్ట్రాల సంస్కృతి నుండి మన సంస్కృతి క్షణక్షణానికీ లయమవుతున్నా - పెండ్లి, పిల్లలు దాంపత్యం మొదలయిన విషయాలు వచ్చినపుడు మనం పురాతనకాలంలో జనం పాటిస్తు వచ్చిన "సంస్కృతి ని తలపుకు తెచ్చుకోవాలి.

నేనూ జ్ఞప్తికి తెచ్చుకున్నాను.

రాజీ పతివ్రతగా, నా పిల్లల తల్లిగా వుండాలని కోరుకున్నాను. అమె ప్రవర్తనలో చాలామార్పులు వచ్చినా, ఆమెకళ్ళు నా హృదయాన్ని వేడుకొన్నవి.

నేను పెండ్లికి సమ్మతించాను.

పెళ్ళి జరిగింది

ఈ పెళ్ళి విషయం ఎవరికీ తెలుపలేదు. నా ఆత్మలావున్న నీకేతెలియదు...మరెవ్వరికి తెలుపు తాను! అంతా రహస్యంగా జరిగింది.

నే నెందుకు అట్లా చేశాను? - ఈ ప్రశ్న నిన్న, మొన్న టిదికాదు. నే నామెను పెళ్ళిచేసుకొన్నాక చాలాసార్లు ఈ ప్రశ్న వుద్భవించింది దానికి స్పష్టమయిన జవాబు ఇప్పటికీ దొరకలేదు.

అయితే ఒక మాట......

రాజీని ప్రప్రథమంగా చూసిననాడే - ఆమె నుండి ప్రథమ చుంబనం కానుకగా పొందిననాడే లోలోపల నా మనసు అపస్వరం పలుకుతూనే వుంది -"ఇది దారికాదు -" అని, కాని మనసు ఇంకోదారి చూపిందుకూ అసమర్థమయి నందుకే ఈ ఓటమికి కారణం కాబోలు!

ఓటమి ...

గెలిచిన చోటే ఓడిపోయాను! ...

ఆ ఓటమిని,నా జీవితంలో ప్రవహించిన తీయని ప్రవాహంలో గెలుపనే భావించాను. లేకుంటే రూప దేవత అయిన రాజీ నన్ను ప్రేమించడమంటే ఏమిటి?

పెళ్ళయిన నెలలు మా దాంపత్యం సుఖంగానే సాగింది. కొన్నాళ్ళకు 'పెళ్ళన్న నరకంలో అవుతాయి' అన్న అనుభూతి కలిగేలా చేసింది - అమె!

ఆమె గర్భవతి అయినపుడు నా మనసు ప్రఫుల్లమయినది. అదే వుత్సాహాన్ని, ఆనందాన్ని ఆమె



## డబ్బు కావాలా?

రు. 6/- లు పెట్టుబడితో మా (చైను పద్ధతి) స్కీములో సభ్యులుగాచేరి, మీ బంధు మిత్రులను చేర్పించడం ద్వారా ఇంట్లో కూర్చుని ప్రతి రోజూ మనియార్డర్ల ద్వారా రు. 17,476/-లు లాభం పొందండి.

వివరములు ఉచితము

Sree Venkateswara Money Circulation, Govt. Regd. No-210
T. Nagar - MADRAS-17.

## మీకు సంతానం లేదా!



మా సలహా సంప్రదింపులచే, భారతదేశములో పలు ప్రాంతముల సోదరీమణులు సంతానవతులు అయి పంపిన యోగ్యతాపత్రములు గలవు.

ఉచిత - సలహా - వివరములకు

శ్రీ నాగార్జున మూలికా కుటీరం
రైల్వేస్టేషన్ వద్ద, రామాలయంవీధి
తెనాలి - 2

మోహంలో వెతికాను. అక్కడ శ్మశాన వైరాగ్యం వెలసింది ! ..ఆ భావాన్ని మొట్ట మొదట సారిగా గ్రహించినపుడు నా గుండెల్లో పిడుగు పడినట్టయింది.

"పిల్లలు ఇష్టంలేదా రాజీ !"

అని ఒకరోజడిగాను. దానికి సమంజసమయిన జవాబు దొరికినా ఊహ అబద్ధమవుతుందని భావించాను. లేక నిరీక్షించాను. "ఇంత త్వరలో పిల్లలు కని... అయ్యో .. వద్దండీ .. ఈసారి ఏదైనా చేసి అబార్షన్ చేయించుకుంటే..." అన్నది.

"ఛీ ! ఏం మాటలవి... రాజీ .." గట్టిగా అరిచాను. ఆ అరుపు ఆమెలో ఏ సంచలనాన్నీ కలిగించలేదు. ఆమె తన పట్టుదలతో వుండిపోయింది. నేనెన్ని చెప్పినా వినిపించుకోలేదు.

"బిడ్డవొస్తే... అబార్షన్ చేయించుకుంటాను.."

నాకు చాలా కోపం వచ్చింది. ఆడదానికి ఆ మాటలు భూషణం కావు. అలాటిమాటలు చెప్ప కూడదు... చెప్పినా మొగుడైన తనతో, కడుపులో వున్న బిడ్డకు తండ్రైన తనతో చెప్పకుండా వుండవలసింది

'ఏమెరుగని ఒకజీవాన్ని నీ సౌందర్యంకొరకు బలిఇవ్వగలిగితే నువ్వూ నాశనం అయిపో', విన్ను వేసేదంపుతాను.

తిరస్కారం నిండిన చూపుతో నన్నొకసారి చూసి చెప్పింది.

"ఓ! అంతధైర్యమా! మీరొక పసిపిల్లడనే అనుకున్నాను."

నా మగతనాన్ని ప్రశ్నించినట్టయింది దాన్ని సహించడం నావల్ల కాలేదు. సమస్యలన్నిటికీ చావు చివరితీర్మానం అని నాకు తెలుసు, అదీ పాపమనేదీ తెలుసు. అయితే రాజీ ఆ పాపాన్ని పుణ్యంగా మార్చేసింది.

శశీ...నువ్వే నా స్థానంలో వుండివుంటే ఏం చేసేవాడివి ! - తెలుసు, దీనికి నువ్వేం చెబుతావో నాకు తెలుసు. "పెండ్లి చేసుకొనక అలాగే వుండేవాణ్ణి" అని లేక "ఆమెను ఒప్పించే వాణ్ని" అని చెప్పవచ్చును.

ఆ రెండూ నా సమస్యలకు సరి అయిన పుత్తరాలు కావు. ఆమె చాలా పట్టుదల మనిషి...ఆమె దారి ఆమెకు సరిపోయింది. వాదారి నాకు సరి అనిపించింది.

ఒక పిల్లకు నాన్న అనిపించుకోవాలని ఎన్ని ఆశలు పెట్టుకున్నాను! వాటిని నోటితో శబ్దాలతో చెప్పలేను...ఎంతయినా చెప్పేదేమి! - ఆక్షణంలో నా జీవితానికి అవిల్లే గురిగా కనిపించింది.

ఆమె కళ్ళల్లోకి శత్రువును చూసినట్టుచూసి నొక్కి, నొక్కి చెప్పాను.

"రాజీ, ఒకటి పిల్ల, లేదా చావు రెంటిలో ఏదైనా ఒకటేనన్నుకో."

"చావు" అన్నది పెదవులను కొరుకుతూ అలా పెదవిని కొరికినపుడు ఆ పెదవుల అంచులోని వలుపు నన్ను పిలిచింది.

ఆ వలుపు నన్ను పిలిచింది.

చుంబనం కోరింది.

చుంబనం పొందింది.

నా కోపమంతా ఆ అమృత తుల్యమయిన అధరాల పిలుపులో, నల్లని కళ్ళ వెలుగులో, నల్లని వుంగరాల జుత్తులో కరిగిపోయింది

"ఓ! రాజీ నా కోరికను నిరాకరిస్తావని కలలోనూ తలచుకోలేదు. ఈ ఆరాధన, ఈ కామన, ఈ తపస్సు అన్నీ ఒకే ఒక ఉన్నతమయిన గమ్యం పై పేవున్నది - అది మన బిడ్డ !" అన్నాను.

ఆమె నవ్వింది ఆ నవ్వు ప్రశాంత సరోవరంలోకి రాయి రువ్వినట్లయింది.

'బిడ్డ ... నా కొద్దు' - అన్నదామె.

"రాజీ... ఇదొకటి" నేను ప్రాధేయ పడ్డాను.

నేను మగవాడినీ, ఆమెకు మొగుడినని మరచి వేడుకున్నాను. దేవుడి ముందు భక్తుడు వేడుకున్నట్టు.

"రాజీ".. ఒకే ఒక సారి" - ప్రతిమాలాను.

తల్లి కావాలన్న వాంఛ ఆమెలో లేదు. ఆ లేని దాన్ని నేను నింపలేను నా బిడ్డతో సహా ఆమె చచ్చి పోవాలన్నది విధి విధి మేమో ఆమె తల్లికాలేదు. బిడ్డపుట్టనూలేదు నేను తండ్రికాలేదు. తల్లిని కావాలన్న కాంక్ష ఆమెలో వుండివుంటే ఇవన్నీ జరిగేవేమో !

శశీ .. నే నొక ప్రతిజ్ఞ చేశాను - "ఒకటి ఆమె తల్లికావాలి. లేక నేను హంతకుడు కావాలి" మనసులో ఈ విషయం మొలిచే ముందు మరొక సారి అడిగాను.

"నేను తండ్రి కావొద్దా రాజీ ..!"

ఈ ప్రశ్నె అడిగకపుంటే చావుండేదేమో !...

శశీ... ఆ ప్రశ్న అడిగకముందే చంపేయవలసింది ... ఓ నా ప్రేమకి మోసంజరిగిందని తెలిసి కుమిలిపోయే ప్రమేయమే లేకపోయేది.

"ఆ బిడ్డ మిదికాదు."

వాక్యం ఒకటి అయినా వేయి కథలను చెప్పింది. ఆ కథలను వినలేక విన్నాను... వినేలా చేసింది అది

మళ్ళీ ఆమె పెదిమల్లోని, కళ్ళల్లోని, కురులలోని వలపుపిలవకముందే కళ్ళుమూసుకుని ఆమె గొంతును పిసికేశాను

"క్షమించండి .. మీది కానిదాన్ని మీదని మీకివ్వలేను ..' ఆ పలుకులు బరువుగా వున్నాయి .. నా చేతుల్లో రాక్షసశక్తి ఆవిర్భవించింది

- గట్టిగా నొక్కేశాను - గొంతులోని నరనరలూ తెగిపోయేలా ...

చివరి సారిగా గట్టిగా అరిచింది.

రాజీ కథ ముగిసిపోయింది - ఇక వ్రాసేది నా కథ ......

శశీ.. ఎలెక్ట్రిక్ చేర్‌లోనో, ఫాసీ స్తంభంలోనో ముగిసిపోనున్న నాకథ...ఇసంతా నె నెవరికీ చెప్పలేదు ఇపుడూ చెప్పకూడదనుకున్నాను. కాని నా పేరు ఈ ప్రపంచంలో ఎవరికీ తెలియక మరచిపోకూడదని చెబుతున్నాను. ఇది సాహసం కథ కాదు; దుఃఖం కథ నాతో ఏడ్చే ఒక జత కళ్ళు అవశ్యకంగా నాకు కావాలి, ఆ కళ్ళు నీవిగా అయి వుండాలి. ఇదే నా తుదికోరిక. రేపు అధికారులు నా చివరి ఆశను అడగవొచ్చును. కానీ, నాకు కోరికలే లేవు వున్న కోరికను నీవు తీర్చుతావు కదూ ? - నా కంతే చాలు.

నేను క్షమకోరను ఇంకొకరిని క్షమించను. నేను పాపం చేసివుంటే ఆ పాపానికి ప్రాయశ్చిత్తం జరిగి తీరుతుంది.

ఇంకేమి వ్రాయలేను.

ఇంకెపుడయినా కలుసుకుందాము నేను మళ్ళీ జన్మమెత్తితే ఎలా గుర్తుపడతావు గుర్తు చెబుతాను విను. ఎప్పటికీ కన్నీళ్ళుకార్చే ఒక ప్రేమోపహతుడయిన జీవిని నీ వెక్కడయినా చూడగలిగితే అతనే నేను.

★

# సుదూరంలో

-కొప్పుర్తి రామారావు

క్రొత్తొక వింత పాతొక రోత అని
తలచకు
నీకునీవే నీ బతుకును
చీకటి చేసుకుని పల్చనవకు

నిన్ను మందలించిన వాడే
నీ శ్రేయోభిలాషి

మనస్సిచ్చి మాట్లాడుతున్నా
కొందరు చేస్తారు ద్రోహం
అలా చేస్తేనే కాని తీరదట
పాపం వారిదాహం

రమణిలో రంగు తరిగితే
అతనికి వెగటు ( )
'తరుణి' తొలగినపుడు
కొంగు తగిలితే
మరొకనికి సాపాటు !

మక్కువ లేని మనిషికి
ఎంతెక్కువగా మేలు చేసినా
వ్యర్థ శ్రమ
ఆ మనిషి
నీలోని మంచిని గుర్తించటం
అది ఒకి భ్రమ